# క్రైం కౌంటర్


webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 131 బుధవారం 18-02-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రైం కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రిపోర్టర్లు కావలెను
- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
Contact No: 98497 07349


# మున్సిపల్ కమిషనర్లు, అధికారులపై రేవంత్ రెడ్డి ఆగ్రహం..



మున్సిపల్ కమిషనర్లు, అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా మంది అధికారులు క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడం లేదని తెలిపారు. త్వరలోనే తాను ప్రతీ జోన్‌లో పర్యటిస్తానని.. విధుల్లో అలసత్వం వహిస్తే.. అక్కడికక్కడే సస్పెండ్ చేస్తానని తీవ్ర హెచ్చరికలు చేశారు. జీహెచ్‌ఎంసీ విభజన సమస్యల పరిష్కారానికి సూచనలు అందించారు. కొత్తగా ఎన్నికైన మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లకు ట్రైనింగ్ ఇవ్వాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. ఇవాళ పురపాలక శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధిపై సంబంధిత అధికారులతో కలిసి.. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఇటీవల విడిపోయిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జీహెచ్‌ఎంసీ )పై సమాలోచనలు జరిపారు. జీహెచ్‌ఎంసీని విభజించి 3 కొత్త కార్పొరేషన్లుగా ఏర్పాటు చేయడంపై అధికారులు లేవనెత్తిన పలు సమస్యలకు సీఎం రేవంత్ రెడ్డి.. పలు సూచనలు చేశారు. అదే సమయంలో 3 కార్పొరేషన్లలో పారిశుద్ధ్యంపై అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టాలని పేర్కొన్నారు. త్వరలోనే తాను ప్రతీ జోన్‌లో స్వయంగా పర్యటిస్తానని.. ఆ సమయంలో రోడ్లు శుభ్రంగా లేకపోయినా, పారిశుద్ధ్య సమస్యలు ఉన్నా సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని స్పాట్‌లోనే సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. అదే సమయంలో చాలా మంది అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లడం లేదని తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి.. మున్సిపల్ అధికారులు, కమిషనర్లపై సీరియస్ అయ్యారు. ఉదయమే కమిషనర్లు, జోనల్ కమిషనర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి.. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఇక హైదరాబాద్ నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంలో స్కైవాక్ బ్రిడ్జిల ఏర్పాటు పైన అధ్యయనం చేయాలని సూచించారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ దగ్గర్లో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అడ్వర్టైజింగ్ బోర్డులు ఏర్పాటు చేయడంపై జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఆదాయం చేజారిపోకుండా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాల కోసం 10 శాతం అడ్వర్టైజింగ్ బోర్డులు కేటాయించాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి ఏడాదికి ఒకసారి ఫీజులను వసూలు చేయాలని ఆదేశారు. అదే సమయంలో అనుమతి లేకుండా అడ్వర్టైజింగ్ బోర్డులపైనా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిటీలో స్ట్రీట్ లైట్ల నిర్వహణలో సరైన చర్యలు చేపట్టాలని తెలిపారు. స్ట్రీట్ లైట్ల నిర్వహణ విషయంలో యూనికోడ్ పాటించాలని.. జంక్షన్‌ల వద్ద స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నగరంలో ఉన్న అన్ని పార్కుల వివరాలను కూడా సేకరించాలని తెలిపారు. అదే సమయంలో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు పూర్తి కావడంతో.. కొత్తగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లకు ఒక రోజు ట్రైనింగ్ ఇవ్వాలని మున్సిపల్ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్‌రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు.




## కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబుకు ప్రముఖుల అభినందనలు.





మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి వన్నె తేవాలి.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 17 ( జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన శ్రీమతి ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబును కోదాడ పట్టణ ప్రముఖులు పలువురు మంగళవారం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా హుజూర్నగర్ మాజీ మండల అధ్యక్షులు సాముల శివారెడ్డి మాట్లాడుతూ, అపార రాజకీయ అనుభవం ఉన్న ఎర్నేని మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చైర్పర్సన్ పదవికి వన్నె తేవాలన్నారు. ఈ సందర్భంగా కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారి ఆశీస్సులతో చైర్మన్ పదవి వరించిందన్నారు. వారి సహాయ సహకారాలతో కోదాడ మున్సిపాలిటీ నీ అభివృద్ధి చేస్థామన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెల్ల సీతారామయ్య, పారి శ్రామిక వేత్త గంట సత్యనారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగా రావు, పోటు రంగారావు, మునిసిపల్ కమిషనర్ రమాదేవి, మునిసిపల్ డీఈ ఉన్నారు.

## చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా కదం తొక్కిన కలం కార్మికులు




సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ ఫిబ్రవరి 17 ( జిల్లా బ్యూరో)

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న, మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్‌మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళ వారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని

2లో

## ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో 24-02-2026 నాడు జరగబోయే ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం కోసం కోదాడ డిపోలో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ.



క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 17( జిల్లా బ్యూరో)

ఎంతో కాలంగా పెండింగ్ లో వున్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు, ఆర్టీసీ విలీనం, మరియు యూనియన్ ల పునరుద్ధరణ లపై ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం గడిచినా ఆనేక పర్యాయాలు యూనియన్ లు వినతి పత్రాలు సమర్పించినా ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి ఆర్టీసీ జేఏసీ సిద్ధమైంది. ఆర్టీసీ కార్మిక సమస్యలు పరిష్కరించకపోగా పనిభారం పెంచి ఆర్టీసీ బస్సుల సంఖ్య తగ్గించి ప్రైవేట్ బస్సులను ప్రవేశపెట్టడం దుర్మార్గమని, ఆర్టీసీ కార్మికులకు రావలసిన బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకుండా ఇంకా జాప్యం చెయ్యడం చాలా సిగ్గుచేటని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు.

ఇట్టి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆర్టీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు శ్రీ. బుడిగ పుల్లయ్య ( టీఎంయూ వైస్ ప్రెసిడెంట్) శ్రీ. జి . అంజయ్య, టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి, శ్రీ. సుంకరి శ్రీనివాస్ ( టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి) మరియు కోదాడ జేఏసీ నాయకులు శ్రీ. కె .వి . రత్నం ( టీఎంయూ ), శ్రీ . రాజశేఖర్, ( ఇవు ), శ్రీ.జి .వి . స్వామి, (ఇవు ), శ్రీ. అబ్దుల్ రహీమ్,( టీఎంయు ), శ్రీ. బ్రహ్మం,(ఇవు ), శ్రీ. జమాల్ గౌడ్, (ఇవు ) మొదలగు ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రేపు జరగబోయే ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

జేఏసీ డిపో కమిటీ

కోదాడ డిపో.

## కోదాడ మునిసిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబుకు అభినందనలు.



మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి వన్నె తేవాలి.

చిలుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రముఖులు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 17 ( జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన శ్రీమతి ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబును చిలుకూరు మండలం మరియు చిలుకూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజకీయ ప్రముఖులు పలువురు మంగళవారం వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, మరియు చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అపార రాజకీయ అనుభవం ఉన్న ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చైర్పర్సన్ పదవికి వన్నె తేవాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నెన్ని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారి ఆశీస్సులతో చైర్మన్ పదవి వరించిందన్నారు. వారి సహాయ సహకారాలతో కోదాడ మున్సిపాలిటీ నీ అభివృద్ధి చేస్థామన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, కొల్లు సత్యనారాయణ, పొందూరు రమేష్, కోడారు రాము, గోగుల వీరభద్రం మరియు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా కదం తొక్కిన కలం కార్మికులు

సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ ఫిబ్రవరి 17 ( జిల్లా బ్యూరో)

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న, మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్‌మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళ వారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు.




తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్

(టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)

వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రం లోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ, కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ

రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)

రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగా రావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు, హైదరాబాద్ జిల్లా నాయకులు వి. రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి,శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్, మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి, ఖమ్మం జిల్లా నాయకులు అర్వపల్లి నగేష్, వెలుగోటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

# కోదాడ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి కి అభినందనలు.



మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పదవికి వన్నె తేవాలి.

ఆంధ్రప్రదేశ్ జగ్గయ్యపేట నియోజకవర్గం వైయస్సార్ సిపి ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 17 ( జిల్లా బ్యూరో )

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన దేవరపల్లి మల్లేశ్వరిని ఆంధ్రప్రదేశ్ జగ్గయ్యపేట నియోజకవర్గం వైయస్సార్సీపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, మరియు రాజకీయ ప్రముఖులు పలువురు మంగళవారం వారిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు, మాట్లాడుతూ, అపార రాజకీయ అనుభవం ఉన్న దేవరపల్లి మల్లేశ్వరి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి వైస్ చైర్ పర్సన్ పదవికి వన్నె తేవాలన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన దేవరపల్లి మల్లేశ్వరి మాట్లాడుతూ, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మరియు టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆశీస్సులతో వైస్ చైర్మన్ పదవి వరించిందన్నారు. వారి సహాయ సహకారాలతో కోదాడ మున్సిపాలిటీ నీ అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జగ్గయ్యపేట నియోజకవర్గం వైయస్సార్ సిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, టిపిసిసి డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సుబ్బారావు మరియు వివిధ హోదాలలో ఉన్న రాజకీయ ప్రముఖులు, కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐబొమ్మ రవికి బెయిల్ మంజూరు..



సినిమా పైరసీ కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న ఐబొమ్మ రవికి భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఐబొమ్మ రవికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ మంజూరు సమయంలో కోర్టు పలు షరతులు విధించింది. దేశం విడిచి వెళ్లకూడదని.. రోజూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి హాజరు కావాలని తెలిపింది. దాదాపు 3 నెలలకు పైగా జైలులో ఉన్న ఐబొమ్మ రవి.. తాజాగా బెయిల్ మంజూరు కావడంతో త్వరలోనే బయటికి రానున్నాడు. సినిమాలు పైరసీ చేసి.. వాటిని వెబ్‌సైట్‌లలో ఉంచుతున్న ఐబొమ్మ రవిని తెలంగాణ పోలీసులు వలవేసి అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దాదాపు 100 రోజులుగా జైలులో ఉన్న ఐబొమ్మ రవికి ఎట్టకేలకు బెయిల్ వచ్చింది. ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు అయిన ఇమంది రవికి తాజాగా తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. సినిమాలు పైరసీ చేసిన కేసులో నవంబర్ 16వ తేదీన ఇమంది రవిని పోలీసులు.. హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. బెయిల్ మంజూరు సమయంలో హైకోర్టు ఇమంది రవికి కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా భారతదేశం విడిచి బయటికి వెళ్లొద్దని ఆదేశించింది. ఈ క్రమంలోనే తన పాస్‌పోర్టును కోర్టులో అప్పగించాలని ఆదేశాలు జారీ చేసింది. జైలు నుంచి బయటికి వచ్చిన తర్వాత నిత్యం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ సీసీఎస్ పోలీసుల ముందు హాజరు కావాలని తేల్చి చెప్పింది. ఇక సినిమాలను ఇమంది రవి పైరసీ చేయడం వల్ల.. సినిమా ఇండస్ట్రీకి రూ.వేల కోట్ల నష్టం వచ్చినట్లు హైదరాబాద్ పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా ఇలా సినిమాలు పైరసీ చేసి.. వాటిని ఐబొమ్మ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేవాడని తెలిపారు. బెట్టింగ్ యాప్‌ల ద్వారా ఇమంది రవి కోట్ల రూపాయల సొమ్మును దాచినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇలా అక్రమంగా పోగు చేసిన డబ్బులతో ఇమంది రవి భారతదేశం విడిచిపారిపోయాడని.. అండమాన్ నికోబార్ దీవుల్లోని ఒక ద్వీపంలో నివసిస్తున్నట్లు తేలింది. ఇక అక్కడే పౌరసత్వం కూడా తీసుకున్నాడని పోలీసులు వెల్లడించారు. ఇక పోలీసులు అతడిని పట్టుకునేందుకు ప్రయత్నాలు చేయగా.. అరెస్ట్ చేయడాని కంటే ముందు ఐబొమ్మ వెబ్‌సైట్‌లో.. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకే సవాల్ విసిరాడు. దీంతో ఈ కేసును మరింత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న హైదరాబాద్ పోలీసులు అతడిని పక్కా ప్రణాళికతో అరెస్ట్ చేశారు. అయితే ఇమంది రవిని పోలీసులు నవంబర్‌లో అరెస్ట్ చేసి.. కస్టడీలోకి తీసుకుని విచారణ చేసినప్పటికీ అతడి నుంచి పూర్తిగా వివరాలను రాబట్టలేకపోయారు. ఏది అడిగినా తనకు తెలియదని.. తనకు సినిమాల పైరసీతో ఎలాంటి సంబంధం లేదని ఇమంది రవి చెప్పడం గమనార్హం. ఇక అరెస్ట్ అయినప్పటి నుంచి పలు మార్లు బెయిల్ కోసం ఇమంది రవి ప్రయత్నాలు చేసినప్పటికీ.. ఎదురుదెబ్బలే తగిలాయి. ఇక తాజాగా ఎట్టకేలకు అతడికి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదల కానున్నాడు.

# జేఈఈ మెయిన్స్ లో ఎన్ ఆర్ ఎస్ విద్యార్థుల ప్రతిభ.







93.52పర్సంటైల్ తో సత్తా చాటిన విద్యార్థులు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, ఫిబ్రవరి 17 ( జిల్లా బ్యూరో )

సోమవారం రాత్రి ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ ఐ ఐ టీ మరియు మెడికల్ అకాడమీ విద్యార్థులు తమ ప్రతిభ ను కనబరచి మంచి పర్సంటైల్ సాధించినట్లు ఆ అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజ్ కు చెందిన వై. శరణ్య అన్ని విభాగాలలో 93.52 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. అదే విధంగా మ్యాథ్స్ విభాగంలో కాలేజీ కు చెందిన ఎన్ . యశస్వినిని 98.27, పీ. అమృత సుధా వర్షిణి 97.69 పర్సంటైల్ సాధించినట్లు వారు తెలిపారు. కాలేజ్ కు చెందిన 50 మంది విద్యార్థులకు పైగా 90కి పైగా పర్సంటైల్ సాధించి ఐఐటీ లు, ఎన్ ఐ టీ లలో సీట్లు పొందేందుకు అర్హత సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ వడ్డే రాజేష్,డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ,అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య,వైస్ ప్రిన్సిపాల్ పీ ఎన్ ఆర్, క్యాంపస్ ఇంచార్జి మౌనిక, పలువురు లెక్చరర్లు అభినందించారు.

# హైదరాబాద్ టీటీడీ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు..



హైదరాబాద్ టీటీడీ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. మంగళవారంతో ప్రారంభమైన ఉత్సవాలు ఈనెల 26 వరకు కొనసాగనున్నాయి. ధ్వజారోహణంతోపాటు ప్రారంభమైన శ్రీవారి ఉత్సవాలు.. ఈనెల 26న ధ్వజారోహణంతో ముగియనున్నాయి. ఇక ఏ రోజు ఏ రకమైన వాహనసేవలు జరగనున్నాయి.. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎలాంటి కార్యక్రమాలు జరగనున్నాయి అనేది ఈ స్టోరీలో చూద్దాం. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో ప్రారంభం కానున్న వాహన సేవల వివరాలను వెల్లడించాయి. మంగళవారం ఉదయం 10.30 గంటలకు ధ్వజారోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా గరుత్మంతుడిని శాస్త్రోక్తంగా కొత్త వస్త్రంపై లిఖించి.. ప్రత్యేక పూజలు చేపట్టి.. ఆ తర్వాత ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. ధ్వజారోహణం అంటే 18 గణాలను.. ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం అని అర్థమని పండితులు తెలిపారు. జూబ్లీహిల్స్ ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు.. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు వాహన సేవలను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 17వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు రకరకాల వాహన సేవలు, కార్యక్రమాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 17వ తేదీన ఉదయం ధ్వజారోహణం నిర్వహించనున్నారు. మేష లగ్నం ఉదయం 10.30 గంటల నుంచి 11.00 గంటల వరకు ధ్వజారోహణం జరగనుంది. అదే రోజు రాత్రి పెద్దశేష వాహనం నిర్వహిస్తారు. ఫిబ్రవరి 18వ తేదీన ఉదయం చిన్నశేష వాహనం.. రాత్రి హంస వాహన సేవ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 19వ తేదీన ఉదయం సింహ వాహనం.. రాత్రి ముత్యపుపందిరి వాహనంలో ఊరేగిస్తారు. ఫిబ్రవరి 20వ తేదీన ఉదయం కల్పవృక్ష వాహనంతోపాటు.. రాత్రి సర్వభూపాల వాహన సేవ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 21వ తేదీన ఉదయం మోహినీ అవతారంలో పల్లకీ ఉత్సవం నిర్వహించనుండగా.. రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు గరుడ వాహన సేవలో ఊరేగిస్తారు. ఫిబ్రవరి 22వ తేదీన ఉదయం హనుమంత వాహనంతోపాటు.. రాత్రి గజ వాహనం ఉంటుంది. ఫిబ్రవరి 23వ తేదీన ఉదయం సూర్యప్రభ వాహనంతోపాటు.. రాత్రి చంద్రప్రభ వాహన సేవ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 24వ తేదీన ఉదయం రథోత్సవంతోపాటు.. రాత్రి అశ్వవాహన సేవ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 25వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ధ్వజావరోహణం ఉంటుంది. ఇక చివరగా ఫిబ్రవరి 26వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు పుష్పయాగంతో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ వార్షిక ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిత్యం వాహనసేవల ముందు కోలాటాలు.. భజన కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను కూడా ఆలపించనున్నారు.



# హోటల్లో లవర్‌తో దొరికిపోయిన పాండ్యా!



టీమ్ ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అంటేనే స్టైల్, యాటిట్యూడ్.. ఇప్పుడు దానికి 'కాంట్రవర్సీ' కూడా తోడైంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో హై-వోల్టేజ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమవుతుంటే, అందరూ ప్రాక్టీస్ సెషన్లలో బిజీగా ఉంటే.. మనోడు మాత్రం వాలెంటైన్స్ డే మూడ్‌లో మునిగిపోయాడు. కొలంబోలోని ఒక లగ్జరీ హోటల్ లాబీలో తన గర్ల్‌ఫ్రెండ్ మహిక శర్మతో కలిసి హార్దిక్ చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. నిజానికి బీసీసీఐ నిబంధనల ప్రకారం.. విదేశీ పర్యటనల్లో ఉన్నప్పుడు ప్లేయర్స్ తమ ఫ్యామిలీ మెంబర్స్‌ని లేదా పార్ట్‌నర్స్‌ని వెంట ఉంచుకోవడానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. ముఖ్యంగా వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీల సమయంలో 'నో ఫ్యామిలీ' పాలసీని బోర్డు స్ట్రిక్ట్‌గా అమలు చేస్తోంది. కానీ, హార్దిక్ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా వాలెంటైన్స్ డే సెలబ్రేషన్స్ కోసం గర్ల్‌ఫ్రెండ్‌ను ఏకంగా కొలంబోకే రప్పించేశాడు. ఇది చూసిన నెటిజన్లు "మ్యాచ్ ముఖ్యం భయ్యా.. ముచ్చట్లు కాదు" అంటూ ట్రోల్ చేస్తున్నారు. ఇక ఈ కాంట్రవర్సీకి ఆజ్యం పోస్తూ హార్దిక్ మెడపై ఒక కొత్త టాటూ దర్శనమిచ్చింది. ఇంగ్లీష్ అక్షరం ((('ఎం'))) ని తన మెడ వెనుక భాగంలో పర్మనెంట్‌గా వేయించుకున్నాడు. ఇది తన లేడీ లవ్ 'మహిక' పేరులోని మొదటి అక్షరమేనని క్లారిటీ వచ్చేసింది. గతంలో తన మాజీ భార్య నటాషా కోసం కూడా ఇలాగే టాటూలు వేయించుకున్న హార్దిక్, ఇప్పుడు అంతకంటే స్పీడ్‌గా కొత్త రిలేషన్‌లో దూసుకుపోతుండటం హాట్ టాపిక్‌గా మారింది.

**ఆట కంటే ప్రేమే ప్రాధాన్యమా?**

ఇటీవల ఒక ఇంటర్వ్యూలో హార్దిక్ మాట్లాడుతూ.. "ఆమె నా జీవితంలోకి వచ్చాక అన్నీ శుభాలే జరుగుతున్నాయి.. నా సక్సెస్ క్రెడిట్ ఆమెదే" అంటూ ఓపెన్‌గా చెప్పేశాడు. అయితే, పాకిస్థాన్‌తో కీలక మ్యాచ్ ముందు ఇలా లవర్‌తో టైమ్ పాస్ చేయడంపై ఫ్యాన్స్ సీరియస్ అవుతున్నారు. "గ్రౌండ్‌లో పెర్ఫార్మెన్స్ ఇస్తావా? లేక హోటల్ లాబీలో విన్యాసాలు చేస్తావా?" అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. ఈ వ్యవహారంపై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుందా? లేక హార్దిక్ తన ఆటతో అందరి నోళ్లు మూయిస్తాడా? అనేది చూడాలి!

# అభిషేక్ శర్మ వరుస డకౌట్లు..

ఐసీసీ టీ - 20 వరల్డ్ కప్ 2026లో వరుసగా డక్‌లు ఎదుర్కొంటున్న అభిషేక్ శర్మపై విమర్శలు పెరుగుతున్న వేళ, మాజీ కోచ్ రవి శాస్త్రి అతడికి అండగా నిలిచాడు. ఫామ్ తాత్కాలికమేనని, కాస్త ఓపికతో ఆడితే మళ్లీ పుంజుకుంటాడని చెప్పాడు. ఈ టీ20 వరల్డ్‌కప్‌లో అభిషేక్ వరుసగా డకౌట్లు కావడం విశేషం. మరోవైపు ఇషాన్ కిషన్ అద్భుత ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. భారత్ సూపర్ 8 దశకు చేరడంతో అభిషేక్‌కు ఫామ్ తిరిగి తెచ్చుకునే అవకాశాలు ఉన్నాయి. టీ20 వరల్డ్ కప్ 2026లో భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రస్తుతం ఫామ్ సమస్యతో సతమతమవుతున్నాడు. టోర్నీలో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌లలో వరుసగా డకౌట్‌లు కావడం అతడిపై ఒత్తిడిని పెంచింది. చివరి ఆరు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో నాలుగు సార్లు సున్నాకే అవుట్ కావడం అభిమానులను నిరాశపరిచింది. ముఖ్యంగా పాకిస్తాన్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో తొలి ఓవర్‌లోనే వికెట్ కోల్పోవడం చర్చనీయాంశంగా మారింది.



ఇలాంటి పరిస్థితుల్లో యువ ఆటగాడిపై విమర్శలు పెరిగినా, మాజీ భారత కోచ్ రవిశాస్త్రి మాత్రం అభిషేక్‌కు అండగా నిలిచాడు. "అభిషేక్‌కు ఇది తాత్కాలిక ఫేజ్ మాత్రమే. ఇలాంటి పరిస్థితులు ప్రతి క్రికెటర్ జీవితంలో వస్తాయి. అతడు కాస్త ఓపిక పట్టాలి. తన ఆటకు కాస్త సమయం ఇవ్వాలి. అలా చేస్తే మళ్లీ ఫామ్‌లోకి వస్తాడు" అని రవిశాస్త్రి అన్నాడు. అభిషేక్ శర్మ ఆఖరి ఆరు టీ20 ఇన్నింగ్స్‌లను ఒకసారి పరిశీలిస్తే.. మొత్తం మీద 98 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ సిరీస్‌లో రెండు సార్లు డకౌట్ అయ్యాడు. టీ20 వరల్డ్‌కప్‌లో ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ సున్నా పరుగులకే పెవిలియన్ బాట పట్టాడు. ఆఖరి ఆరు ఇన్నింగ్స్ వివరాలు.. 0(1), 68 (20), 0(1), 30(16), 0(1), 0(4). అభిషేక్ స్టైల్ గురించి కూడా శాస్త్రి వివరించారు. హై రిస్క్ ఉ హై రివార్డ్ విధానంలో ఆడే ఆటగాడిగా, కొన్నిసార్లు తొందరగా అవుట్ కావడం సహజమని తెలిపాడు. అయితే, అతడికి కొన్ని బంతులు ఆడి సెటిల్ అయిన తర్వాత భారీ షాట్లు ఆడే సామర్థ్యం ఉందన్నాడు. "అతడు మొదట కొన్ని డాట్ బాల్స్ ఎదుర్కొన్నా, తర్వాత వాటిని సిక్సర్లు, ఫోర్లుగా మార్చగలడు. అది అతడి ప్రత్యేకత" అని శాస్త్రి చెప్పాడు. ఈ మ్యాచ్‌లో అభిషేక్ విఫలమైనా, అతడి ఓపెనింగ్ పార్ట్‌నర్ ఇషాన్ కిషన్ అద్భుత ప్రదర్శన చేశాడు. కఠినమైన పిచ్‌పై 40 బంతుల్లో 77 పరుగులు చేసి జట్టుకు బలమైన స్కోర్ అందించాడు. "ప్రస్తుతం ఇషాన్ డ్రీమ్ ఫామ్‌లో ఉన్నాడు. ఆ పిచ్‌పై దాదాపు 200 స్ట్రైక్ రేట్‌తో ఆడటం అసాధారణం" అని శాస్త్రి అన్నాడు. ఆ మ్యాచ్‌లో భారత్ 175 పరుగులు చేసి, పాకిస్తాన్‌ను 114 పరుగులకే ఆలౌట్ చేసింది. ఈ విజయంతో టీమిండియా సూపర్ 8లో అడుగుపెట్టింది. కీలక దశల్లో అభిషేక్ తిరిగి పుంజుకుంటే, అది జట్టుకు భారీ బలం అవుతుంది. అతడు తన సహజమైన అటాకింగ్ ఆటతో మళ్లీ మ్యాచ్ విన్నర్‌గా మారతాడని టీమ్ మేనేజ్‌మెంట్ కూడా ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# టీ20 వరల్డ్‌కప్ సూపర్ 8 టీమ్స్ ఇవే..



ఐసీసీ టీ - 20 వరల్డ్‌కప్ సూపర్ 8 మ్యాచ్‌ల షెడ్యూల్ ఖరారయింది. ఒక్క గ్రూప్ ఏ మినహా మిగతా గ్రూప్‌ల నుంచి సూపర్ 8కి వెళ్లే జట్ల జాబితా సిద్ధమైంది. గ్రూప్ ఏ నుంచి భారత్ అర్హత సాధించగా, రెండో జట్టు ఇంకా ఖరారు కాలేదు. గ్రూప్ బీ నుంచి శ్రీలంక, జింబాబ్వే.. గ్రూప్ సీ నుంచి వెస్టిండీస్, ఇంగ్లండ్.. గ్రూప్ డీ నుంచి న్యూజిలాండ్, సౌతాఫ్రికా జట్లు అర్హత సాధించాయి. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026 గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లు దాదాపు ముగిసినట్టే. ఒక్క గ్రూప్ ఏ మినహా మిగతా సూపర్ 8 టీమ్స్ లిస్ట్ అంతా సిద్ధమైంది. గ్రూప్ ఏలో పాకిస్తాన్ ఎంట్రీ ఇస్తుందా? లేక యూఎస్ఏ సర్‌ప్రైజ్ ఎంట్రీ ఇస్తుందా? అన్నది ఇంకా వెయిటింగ్‌లో ఉంది. ఇక గ్రూప్ బీ, గ్రూప్ సీ, గ్రూప్ డీ నుంచి సూపర్ 8కు ఏ ఏ జట్లు వస్తున్నాయో ఫైనల్ అయింది. జింబాబ్వే వరుస విజయాలతో ఆస్ట్రేలియా జట్టు ఎలిమినేట్ అవ్వాల్సి వచ్చింది. ఫిబ్రవరి 21 నుంచి సూపర్ 8 మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. మొత్తం 9 రోజులు అంటే మార్చి 1వ తేదీ వరకు జరిగే ఈ మ్యాచ్ షెడ్యూల్‌ను ఐసీసీ ఇప్పటికే ఖరారు చేసింది. ఫిబ్రవరి 21 నుంచి మార్చి 1 వరకు మొత్తం 12 సూపర్ 8 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో మూడు డబుల్ హెడ్డర్స్ ఉన్నాయి.

సూపర్ 8కు అర్హత సాధించిన జట్లు

సూపర్ 8కు ప్రతి గ్రూప్ నుంచి రెండు జట్లు అర్హత సాధించాయి. గ్రూప్ ఏ నుంచి ప్రస్తుతానికి భారత్ ఒక్కటే క్వాలిఫై కాగా.. రెండో జట్టు ఏదో త్వరలో తేలనుంది. గ్రూప్ బీ నుంచి శ్రీలంక, జింబాబ్వే జట్లు. గ్రూప్ సీ నుంచి వెస్టిండీస్, ఇంగ్లండ్ జట్లు. గ్రూప్ డీ నుంచి సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు క్వాలిఫై అయ్యాయి.

సూపర్ 8 గ్రూప్స్

సూపర్ 8కు వచ్చిన ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ 1లో జింబాబ్వే, సౌతాఫ్రికా, వెస్టిండీస్, ఇండియా ఉన్నాయి. గ్రూప్ 2లో న్యూజిలాండ్, వెస్టిండీస్, శ్రీలంక టీమ్స్ బెర్త్‌లు కన్ఫార్మ్ చేసుకోగా నాలుగో జట్టుగా పాకిస్తాన్ ఎంట్రీ ఇవ్వడానికి రెడీగా ఉంది.

టీమిండియా మ్యాచ్‌ల షెడ్యూల్

గ్రూప్ 1లోని భారత్ బలమైన ప్రత్యర్థులతో తలపడనుంది. సౌతాఫ్రికా, వెస్టిండీస్ ఓటములు ఎరుగకుండా అద్భుత ప్రదర్శన చేసి టఫ్ ఫైట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. భారత్ ఫిబ్రవరి 22న సౌతాఫ్రికాతో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 26న జింబాబ్వేతో మార్చి 1న వెస్టిండీస్‌తో తలపడనుంది. ఈ మూడు మ్యాచ్‌లలో రెండు గెలిస్తే భారత్ సెమీస్‌కు అర్హత సాధిస్తుంది.

# భారత్ చేతిలో ఓటమి తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో పాక్ ఆటగాళ్ల కన్నీళ్లు?



భారత్‌తో జరిగిన టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో 61 పరుగుల తేడాతో ఓడిన తర్వాత పాకిస్తాన్ జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో తీవ్ర నిరాశ నెలకొందని హెడ్ కోచ్ మైక్ హెస్సన్ చెప్పాడు. ఆటగాళ్లు భావోద్వేగంగా కుంగిపోయారని తెలిపాడు. ఇషాన్ కిషన్ అద్భుత ఇన్నింగ్స్, బుమ్రా దెబ్బతో పాక్ పతనం అయింది. అయినా టోర్నీలో ఇంకా ఆశ ఉందని హెస్సెన్ నమ్మకం వ్యక్తం చేశాడు. పాకిస్తాన్ తన చివరి మ్యాచ్‌ను నమీబియాతో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే సూపర్ 8కి అవకాశం దక్కుతుంది. భారత్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో ఘోర ఓటమి తర్వాత పాకిస్తాన్ జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో తీవ్ర నిరాశ వాతావరణం నెలకొందని హెడ్ కోచ్ మైక్ హెస్సెన్ చెప్పాడు. కొలంబోలోని ఆర్.ప్రేమదాస క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన టీ20 వరల్డ్‌కప్ 2026 గ్రూప్ మ్యాచ్‌లో భారత్ చేతిలో పాకిస్తాన్ 61 పరుగుల తేడాతో ఓడిపోయింది.మ్యాచ్ అనంతరం హెస్సన్ మాట్లాడుతూ "డ్రెస్సింగ్ రూమ్‌లో అందరూ చాలా నిరాశలో ఉన్నారు. ఈ మ్యాచ్ పాకిస్థాన్‌కు ఎంత ముఖ్యమో ఆటగాళ్లకు తెలుసు. అందుకే ఈ ఓటమి వాళ్లను మానసికంగా బాగా దెబ్బతీసింది" అని తెలిపాడు. భారత్ ఇన్నింగ్స్‌లో ఇషాన్ కిషన్ అద్భుతంగా 77 పరుగులు చేసి జట్టును నిలబెట్టాడు. తొలి ఓవర్లోనే అభిషేక్ శర్మ అవుటైనా, కిషన్ పోరాటంతో స్కోరు మెరుగైంది. తర్వాత సూర్యకుమార్ యాదవ్ (32), శివమ్ దూబే (27) కీలక పాత్ర పోషించారు. దాంతో భారత్ 175/7 స్కోరు సాధించింది. 176 పరుగుల లక్ష్య చేధనలో పాకిస్తాన్ బ్యాటర్ ఆర్డర్ ఘోరంగా కుప్పకూలిపోయింది. భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా దెబ్బకు రెండో ఓవర్లోనే సైమ్ అయూబ్, కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా పెవిలియన్ చేరారు. దాంతో పాకిస్తాన్ 13 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. తర్వాత ఉస్మాన్ ఖాన్ 44 పరుగులతో కొంత పోరాటం చేసినా, మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఇది భారత్‌పై వారి మూడో అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంపై హెస్సన్ స్పందిస్తూ "ఆరంభంలో పిచ్ స్పిన్‌కు సహకరించింది. బంతి బాగా తిరిగింది. మొదట బాగా మొదలెట్టాం. కానీ కిషన్ ఆటతో మ్యాచ్ మాకు దూరమైంది" అని చెప్పాడు. ఈ ఓటమితో వరల్డ్ కప్‌ల్లో భారత్‌పై పాకిస్తాన్ రికార్డు మరింత దిగజారింది. మొత్తం తొమ్మిది మ్యాచ్‌ల్లో ఒక్క విజయం మాత్రమే సాధించింది. ప్రస్తుతం భారత్ వరుసగా మూడో గెలుపుతో సూపర్ 8కు అర్హత సాధించింది. చివరిగా హెస్సన్ మాట్లాడుతూ "మేం మళ్లీ నిలదొక్కుకోవాలి. రెండు మూడు రోజుల్లో మరో మ్యాచ్ ఉంది. ఇప్పటివరకు మేం మంచి క్రికెట్ ఆడాం. ఇంకా టోర్నీలో బలంగా తిరిగి రావచ్చు" అని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రూప్ స్టేజ్‌లో పాకిస్తాన్ నమీబియాతో చివరి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ పాక్‌కు అత్యంత కీలకంగా మారింది. ఆ మ్యాచ్‌లో గెలిస్తేనే పాక్ సూపర్ 8కి చేరే అవకాశం ఉంటుంది.

# ఆ వరల్డ్‌కప్‌ల సీన్ రిపీట్ అవుతుందా?

ఐసీసీ టీ - 20 వరల్డ్‌కప్ 2026లో పాకిస్తాన్‌పై టీమిండియా 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మహాశివరాత్రి రోజు పాకిస్తాన్‌పై భారత్ గెలిస్తే ఆ టోర్నీలో టీమిండియాకు ఇబ్బందులు తప్పవు అన్న ప్రశ్న ఇప్పుడు అందర్నీ కలచివేస్తోంది. ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ చరిత్రలో 2003, 2015లో ఫిబ్రవరి 15నే భారత జట్టు రెండు సార్లు పాక్‌తో తలపడింది. ఈ రెండు మ్యాచ్‌లలో భారత్ విజయం సాధించినా.. ఫైనల్, సెమీస్‌లో ఆసీస్‌పై ఓడిపోయింది. మహాశివరాత్రి రోజు పాకిస్తాన్ జట్టును టీమిండియా జాగారం చేసేలా చేసింది. అలా ఇలా కాదు ఇంకో టీ20 వరల్డ్ కప్ వరకూ గుర్తుండిపోయేలా పాక్‌ను భారత్ ఓడించింది. రణరంగం.. మినీ యుద్ధంలా సాగుతుంది అనుకున్న కొలంబో మ్యాచ్ చప్పగా సాగింది. భారత్ వన్ సైడ్‌గా గెలిచి ఐసీసీ వేదికలపై తామే నెంబర్ వన్ అని మరోసారి చాటిచెప్పింది. అంతా బాగుంది కానీ.. ఈ శివరాత్రి రోజు పాకిస్తాన్‌పై గెలిచిన ప్రతిసారీ టీమిండియాకు చేదు అనుభవాలే ఎదురయ్యాయి. కొంపదీసి ఈ ఏడాది కూడా అలానే జరుగుతుందా? అని కొందరు ఫ్యాన్స్ భయపడుతున్నారు. ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ 2026లో భాగంగా కొలంబో ఆర్.ప్రేమదాస క్రికెట్ స్టేడియం వేదికగా భారత్ - పాక్ మధ్య రసవత్తర పోరు సాగింది. ఈ మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారత జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 175 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ 77 పరుగులతో విధ్వంసం సృష్టించగా.. కెప్టెన్ సూర్య వికెట్లు పడకుండా జాగ్రత్త పడ్డాడు. అనంతరం 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్‌ను కేవలం 114 పరుగులకే భారత్ ఆలౌట్ చేసి 61 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సరిగ్గా 11 సంవత్సరాల కిందట ఇదే తేదీన అంటే ఫిబ్రవరి 15న వన్డే వరల్డ్‌కప్‌లో పాకిస్తాన్‌ను టీమిండియా ఓడించింది. 2003 వన్డే వరల్డ్‌కప్ సమయంలోనూ మహాశివరాత్రిరోజునే ఇండియా - పాకిస్తాన్ మ్యాచ్ జరిగింది. అప్పుడు కూడా టీమిండియా ఘన విజయం సాధించింది.



ఫిబ్రవరి 15న జరిగిన మూడు ఐసీసీ వరల్డ్‌కప్ మ్యాచ్‌లలోనూ భారత్ విజయం సాధించింది. అయితే, గతంలో జరిగిన రెండు టోర్నీల్లో ముఖ్యంగా 2003 వన్డే వరల్డ్‌కప్‌లో భారత్ ఫైనల్ వరకూ వెళ్లి ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలయింది. అదేవిధంగా 2015 వరల్డ్‌కప్ సెమీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలోనే భారత్ పరాజయం పాలయింది. ఈ రెండు టోర్నమెంట్‌లలో ఆస్ట్రేలియానే ఛాంపియన్‌గా నిలిచింది. మరి ఇప్పుడు అదే ఫిబ్రవరి 15న భారత్ పాకిస్తాన్‌ను ఓడించింది. ఈ ఏడాది కూడా కీలక మ్యాచ్‌లో ఆసీస్ భారత్‌ను ఓడించనుందా? అంటూ ఒక అనుమానం పుట్టుకొచ్చింది. ఒకవేళ అదే జరిగితే ఫ్యాన్స్ హార్ట్ బ్రేక్ కావడం ఖాయం. కానీ నిజంగా ఈ సారి పాత సెంటిమెంట్ రిపీట్ అవుతుందా? లేదా? అన్నది మాత్రం అనుమానమే!




## రణ్‌వీర్ సింగ్ వల్ల రూ.40 కోట్ల నష్టం




బాలీవుడ్‌లో కల్ట్ ఫ్రాంచైజీగా గుర్తింపు పొందిన 'డాన్' సిరీస్‌కు ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. మొదట అమితాబ్ బచ్చన్ నటించిన 'డాన్' సంచలనం సృష్టించింది. ఆ తర్వాత 2006లో షారుఖ్ ఖాన్ హీరోగా 'డాన్' రీమేక్ అయి విజయం సాధించింది. దానికి కొనసాగింపుగా తెరకెక్కిన 'డాన్ 2' కూడా హిట్ అయింది. ఇప్పుడు దర్శకుడు ఫరాన్ అక్తర్ 'డాన్ 3'ను తెరకెక్కించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. మొదట ఈ చిత్రంలో హీరోగా రణ్‌వీర్ సింగ్ నటించనున్నట్లు 2023లో అధికారిక ప్రకటన వచ్చింది. అయితే ఇటీవల రణ్‌వీర్ ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్లు వార్తలొచ్చాయి. దీనిపై ఇప్పుడు బాలీవుడ్‌లో పెద్ద వివాదమే నడుస్తోంది. 'డాన్ 3' నిర్మాతలు, ముఖ్యంగా ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు చెందిన బృందం, రణ్‌వీర్ ఆకస్మికంగా తప్పుకోవడం వల్ల తమకు సుమారు రూ.40 కోట్ల నష్టం వాటిల్లిందని ఆరోపిస్తున్నారు. ఈ అంశాన్ని ప్రొడ్యూసర్ గిల్డ్ ఆఫ్ ఇండియా ముందుకు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. షూటింగ్‌కు ముందుగా టెక్నికల్ టీమ్‌కు అడ్వాన్సులు చెల్లించామని, సెటప్ ఏర్పాట్లు చేశామని, కానీ రణ్‌వీర్ చివరి నిమిషంలో వెనక్కి తగ్గడంతో ఆర్థిక నష్టం కలిగిందని మేకర్స్ వాదిస్తున్నారట. మేకర్స్ వర్గాల సమాచారం ప్రకారం, చిత్రీకరణ సమయంలో వ్యక్తిగత సిబ్బంది, ప్రత్యేక వాహనాలు, ఇతర సౌకర్యాలపై రణ్‌వీర్ కొన్ని డిమాండ్లు చేసినట్లు చెబుతున్నారు. వాటిని అంగీకరించి ఏర్పాట్లు పూర్తి చేసిన తర్వాత ఆయన సినిమా నుంచి తప్పుకున్నారని అంటున్నారు. ఈ వ్యవహారాన్ని నిర్మాతలు అన్‌ప్రొఫెషనల్‌గా అభివర్ణిస్తున్నారట. అయితే మరోవైపు ఈ వివాదంపై రణ్‌వీర్ సింగ్ టీమ్ భిన్నంగా స్పందిస్తోంది. 'డాన్ 3' కోసం తమ హీరో దాదాపు రెండేళ్ల పాటు వేచి చూశాడని, కానీ బౌండ్ స్క్రిప్ట్ సిద్ధం కాకపోవడంతో పాటు ప్రాజెక్ట్ ఆలస్యం కావడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నారని వారు చెబుతున్నారు. దర్శకుడు ఫరాన్ అక్తర్ ఇతర ప్రాజెక్టుల్లో బిజీగా ఉండటం వల్ల తమ హీరో టైమ్ వృథా అయిందని వాదిస్తున్నారు. ఇటీవలి కాలంలో 'ధురంధర్' విజయంతో రణ్‌వీర్ క్రేజ్ పెరగడంతో, ఈ వివాదం అనవసరంగా పెద్దదైందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.రణ్‌వీర్ తప్పుకోవడంతో ఇప్పుడు 'డాన్ 3'లో హీరోగా హృతిక్ రోషన్‌ని తీసుకోవాలన్న మేకర్స్ ఆలోచిస్తున్నారన్న టాక్ బీటౌన్‌లో చక్కర్లు కొడుతోంది. చర్చలు ప్రారంభ దశలో ఉన్నప్పటికీ, హృతిక్ అయితే ఈ పాత్రకు సరైన ఎంపిక అవుతారని కొందరు భావిస్తున్నారట. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమాలో విలన్ పాత్ర కోసం టాలీవుడ్ స్టార్ విజయ్ దేవరకొండని సంప్రదించినట్లు కొద్దిరోజుల క్రితం ప్రచారం జరిగింది. అయితే దానిపై ఇరువర్గాల నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. మొత్తానికి 'డాన్ 3' చుట్టూ నడుస్తున్న ఈ పరిణామాలు బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారాయి. రణ్‌వీర్‌పై లీగల్ చర్యలు తీసుకుంటారా? లేక పరస్పర చర్చలతో సమస్య పరిష్కారమవుతుందా? అలాగే హీరోగా చివరకు ఎవరు ఫైనల్ అవుతారు? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది.

## 'ధురంధర్' రికార్డుల్ని బద్దలు కొట్టిన 'బోర్డర్ 2'

ఆదిత్య ధర్‌దర్శకత్వంలో రణ్ వీర్ సింగ్‌హీరోగా నటించిన 'ధురంధర్' మూవీ బాక్సాఫీస్‌వద్ద అద్భుతమైన ఆదరణ పొందింది. ఈ మూవీ రికార్డు కలెక్షన్స్ తో దూసుకెళ్తోంది. ఈ మూవీ రిలీజ్ అయి 7 వారాలు కావొస్తున్నా ఇప్పటికీ భారీ కలెక్షన్స్ ను సొంతం చేసుకుంటూ దూసుకుపోతున్న సినిమా ఇప్పటికీ ఎక్స్ లెంట్ కలెక్షన్స్ ను సొంతం చేసుకుంటూ ఉంది. ఇప్పటివరకూ ఈ మూవీ రూ. 1300 కోట్లకుపైగా కలెక్షన్స్ రాబట్టి బాలీవుడ్ హిస్టరీలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు నెలకొల్పిం. ఇక దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం'బోర్డర్ 2'. ఈ మూవీ భారీ అంచనాల మధ్య జనవరి 22న థియేటర్లలో రిలీజైంది. విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ క్రమంలో ఈ చిత్రం తొలి రోజే భారతీయ బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ. 30 కోట్లు కలెక్షన్లు రాబట్టింది. దీంతో గతేడాది రిలీజైన 'ధురంధర్' తొలి రోజు కలెక్షన్లు రూ. 28.60 కోట్లను అధిగమించి రికార్డును క్రియేట్ చేసింది. ఇక బోర్డర్ 2 సినిమా.. 1971 భారత-పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో సాగుతుంది. ఫస్ట్ పార్ట్ లాంగేవాలా యుద్ధం మీద దృష్టి పెడితే.. ఈ మూవీ సీక్వెల్ ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సమన్వయంతో జరిపిన పోరాటాలను చూపిస్తుంది. పాకిస్థాన్.. భారత్ పై ఆకస్మికంగా జరిపిన వైమానిక దాడుల తర్వాత భారత సైన్యం ఎలా తిప్పికొట్టింది అనేది ఈ కథలో ప్రధానంగా ఉంది. మరోవైపు ఈ చిత్రంపై గల్ఫ్ దేశాల్లో వివాదం నెలకొంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ వంటి గల్ఫ్ దేశాల్లో ఈ సినిమా ప్రదర్శనను నిలిపివేస్తూ అక్కడి ప్రభుత్వాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. చిత్రంలోని కొన్ని సన్నివేశాలు పాకిస్థాన్ వ్యతిరేక ధోరణిలో ఉన్నాయనే కారణంతో సెన్సార్ అనుమతి నిరాకరించినట్లు సమాచారం. మూవీలో సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్, అహన్ శెట్టి లు కీలక పాత్రల్లో నటించారు. బోర్డర్ 2 మూవీకి అనురాగ్ సింగ్ దర్శకత్వం వహించారు. అయితే ఈ మూవీకి క్రిటిక్స్ నుండి పాజిటివ్ టాక్ వస్తోంది. ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా రికార్డులు సృష్టిస్తోంది.




# ప్రతి ఒక్కరూ చూడాల్సిన చిత్రం...




హీరోగా నటిస్తూ స్వయంగా నిర్మిస్తున్న సాయి సింహాద్రి తాజా చిత్రం 'సన్ ఆఫ్' ట్రైలర్ ఘనంగా విడుదలైంది. బత్తుల సతీష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తండ్రీ కొడుకుల అనుబంధాన్ని ప్రధానంగా చూపించనుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ప్రముఖ రచయిత కోన వెంకట్ పాల్గొని సినిమా పెద్ద హిట్ కావాలని ఆకాంక్షించారు. ఫిబ్రవరి 27న విడుదల కానున్న ఈ చిత్రంలో వినోద్ కుమార్ కీలక పాత్ర పోషిస్తుతెలుగు సినీ పరిశ్రమలో కొత్త కథలతో ముందుకొస్తున్న యంగ్ టాలెంట్‌కి వేదికగా నిలుస్తోంది 'సన్ ఆఫ్' మూవీ. సాయి సింహాద్రి హీరోగా నటిస్తూ స్వయంగా నిర్మిస్తోన్న ఈ చిత్రానికి బత్తుల సతీష్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటుడు వినోద్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. తండ్రీ‌ఉకొడుకుల మధ్య భావోద్వేగాలతో నిండిన ఈ కథలో కుటుంబ అనుబంధాలే ప్రధాన బలంగా నిలవనున్నాయి. రిషి సంగీతాన్ని అందించగా, సినిమాటోగ్రఫీని కిట్టు నిర్వహించారు. ఎమోషన్స్, డ్రామా, కుటుంబ విలువలు కలగలిపిన కంటెంట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ , దర్శకులు సముద్ర, వి.ఎన్. ఆదిత్య, నిర్మాత రామ సత్యనారాయణ రాజు, సంగీత దర్శకుడు రఘు కుంచె తదితరులు హాజరై చిత్ర బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా కోన వెంకట్ మాట్లాడుతూ... కోన వెంకట్ మాట్లాడుతూ... 'సినిమాలోని నటీనటులు, టెక్నికల్ టీమ్‌ని బట్టి దానిపై మీద ఓ ఇంప్రెషన్ ఏర్పడుతుంది. ఈ మూవీకి కాస్ట్ అండ్ క్రూ బాగా సెట్ అయింది. సాయి ఈ మూవీ కోసం హీరో అయి నిర్మాత అయ్యాడా?.. నిర్మాత అయ్యాక హీరోగా మారాడా? అన్నది తెలీదు కానీ ఈ సినిమాలో మాత్రం మంచి కంటెంట్ ఉంది. ప్రతీ శుక్రవారం ఎన్నో చిత్రాలు వస్తున్నాయి. ఇలాంటి కంటెంట్ ఉన్న చిత్రాలు హిట్ అయితే ఇంకా చాలా మంది కొత్త వాళ్లు చిత్ర పరిశ్రమలోకి వస్తారు. 'సన్ ఆఫ్' పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. హీరో, నిర్మాత సాయి సింహాద్రి మాట్లాడుతూ .. 'నేను ఎన్నో కథల్ని విన్నాను. సతీష్ బత్తుల చెప్పిన 'సన్ ఆఫ్' కథ నాకు చాలా నచ్చింది. నటన కోసం ట్రైనింగ్ తీసుకుని పాత్రల్లో పరకాయ ప్రవేశం చేస్తాను. భాస్కర భట్ల గారితో ఈ కథ కోసం ఎక్కువగా చర్చించాం. అప్పుడే నాకు మ్యూజిక్ డైరెక్టర్ రిషిని పరిచయం చేశారు. రిషి ఈ మూవీకి అద్భుతమైన సంగీతాన్ని అందించాడు. కిట్టు మాకు గొప్ప విజువల్స్‌ను ఇచ్చాడు. శోభా గారు అమ్మోరులా నా చేతిని పట్టుకుని మా సినిమాని ఇంత దూరం తీసుకు వచ్చారు. ఈ సినిమాకి నా ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్ ఇలా ప్రతీ ఒక్కరూ నాకు సపోర్ట్ చేశారు. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ మెంబర్స్, స్నేహితులతో కలిసి చూడండి. అందరికీ కచ్చితంగా నచ్చుతుంది. ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టకుండా మాత్రం థియేటర్ నుంచి బయటకు వెళ్లలేరు' అని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ శోభా రాణి మాట్లాడుతూ, టైటిల్‌లోనే భావోద్వేగం ఉందని, ట్రైలర్ చూసినప్పుడు తాను ఎంతో కదిలిపోయానని చెప్పారు. దర్శకుడు సముద్ర మాట్లాడుతూ, తండ్రి పాత్రలో వినోద్ కుమార్ నటన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అన్నారు. వి.ఎన్. ఆదిత్య మాట్లాడుతూ, "ఇది సాధారణ కథ కాదు. స్క్రీన్‌ప్లే పరంగా క్లిష్టమైన నిర్మాణం ఉన్న చిత్రం. సాయి సింహాద్రి పడిన కష్టానికి తగిన ఫలితం రావాలి" అన్నారు.హీరోయిన్ మీరా రాజ్‌కు ఇది తొలి తెలుగు చిత్రం కావడం విశేషం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "సాయి గారి ఎనర్జీ అద్భుతం. ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడికి కృతజ్ఞతలు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని ఆశిస్తున్నాను" అన్నారు. భాస్కరభట్ల, రిషి, కెమెరామెన్ కిట్టు తదితరులు కూడా సినిమా విజయంపై ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తంగా చూస్తే 'సన్ ఆఫ్' చిత్రం ఎమోషన్స్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. తండ్రీ‌ఉకొడుకుల అనుబంధాన్ని కొత్త కోణంలో చూపించే ఈ చిత్రం ఫిబ్రవరి 27న థియేటర్లలో విడుదలై ప్రేక్షకుల మనసులను తాకేందుకు సిద్ధంగా ఉంది. కొత్త కథ, కొత్త టీమ్, బలమైన ఎమోషన్స్ అన్నీ కలిసొచ్చి ఈ చిత్రాన్ని విజయపథంలో నడిపిస్తాయని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బాలయ్యకు స్క్రిప్ట్ వినిపించిన స్టార్ దర్శకుడు




నటసింహం నందమూరి నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం అఖండ 2 నిరాశపరిచింది. ఆయన కేరీర్ లో ఓ బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలిచింది. భారీగా ట్రోల్స్ ను కూడా మూటగట్టుకుందీ మూవీ. బాలయ్యతో పని చేసిన అనుభవం ఉన్న బోయపాటి శ్రీను కూడా ఈ సినిమాను తెరకెక్కించడంలో తడబడ్డాడు. అటు కథాపరంగా గానీ, ఇటు గ్రాఫిక్స్ పరంగా గానీ ఏ మాత్రం జనాలను ఆకట్టుకోలేకపోయింది. బాక్సాఫీస్ వద్ద చతికిలపడింది. అఖండ తాండవం ఇచ్చిన షాక్ నుంచి కోలుకున్నారు బాలకృష్ణ. తన నెక్స్ట్ ప్రాజెక్ట్ పై దృష్టి పెట్టారు. ఈ దఫా హిట్ కొట్టి తీరాలనే ఉద్దేశంలో ఉన్నారాయన. ఈ క్రమంలో ఓ మాంచి దమ్మున్న స్క్రిప్ట్ ను విన్నారు కూడా. దీనికి సంబంధించిన కథా చర్చలు ముగిశాయి. దీన్ని ఫైనలైజ్ చేయాలని బాలయ్య దాదాపు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇది ఫైనల్ అయితే గనక నిర్మాత, ఇతర వివరాలు తెర మీదకి వస్తాయి. ఈ స్క్రిప్ట్ ను వినిపించింది మరెవరో కాదు.. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ. మొత్తం రెండు బౌండ్ స్క్రిప్ట్ లను ఆయన రెడీ చేసుకున్నారు. ఇందులో బాలయ్య ఇమేజ్ కు తగ్గట్టుగా డిజైన్ చేశారు. బాలకృష్ణను దృష్టిలో పెట్టుకునే ఈ మాస్ ఎంటర్టైన్మెంట్ స్క్రిప్ట్ ను కొరటాల శివ రాసుకొచ్చారని చెబుతున్నారు. మరొకటి ఓ యంగ్ హీరోకు వినిపించే అవకాశాలు ఉందనేది ఫిల్మ్ నగర్ టాక్. బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలు కావొచ్చు. ఇది బాలకృష్ణకు 113వ చిత్రంగా రూపుదిద్దుకుంటుంది. నిజానికి- దేవర 2 తెరకెక్కించాల్సి ఉంది కొరటాల శివకు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం ఆయన ఎదురుచూపులు సాగిస్తున్నారు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చేస్తున్న డ్రాగన్ తో బిజీగా ఉన్నారు ఎన్టీఆర్. ఆయన అందుబాటులోకి వచ్చేంత వరకూ దేవర 2 ముందుకు కదలకపోవచ్చు. దీంతో ఖాళీగా ఉన్నారు కొరటాల శివ. ఈ గ్యాప్ ను సద్వినియోగం చేసుకుంటూ రెండు కొత్త స్క్రిప్ట్‌లను పూర్తి చేశారాయన. మరో స్క్రిప్ట్‌ను ఒక యువ నటుడి కోసం సిద్ధం చేశారు. ప్రస్తుతానికి ఆ నటుడిని ఖరారు చేయలేదు.

# తెలంగాణకు కేంద్రం మరో శుభవార్త..



తెలంగాణకు కేంద్రం మరో భారీ శుభవార్త చెప్పింది. రూ.వెయ్యి కోట్లతో భారీ రైల్వే ప్రాజెక్టును ప్రకటించింది. గూడ్స్ రైలు వ్యాగన్లను రిపేర్ చేసే మెగా ఫ్రైట్ ఎగ్జామినేషన్ స్టేషన్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయనున్నారు. ఇది రాష్ట్రంలోనే తొలి స్టేషన్ కావడం గమనార్హం. ఈ రిపేర్ స్టేషన్‌లో.. రైలు వ్యాగన్‌ను పూర్తిగా విడదీసి.. ప్రతీ భాగాన్ని చెక్ చేసి.. మళ్లీ కొత్త వ్యాగన్ల లాగా బిగించనున్నారు. ఇందుకోసం వరంగల్ జిల్లాలో భూసేకరణ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణకు రైల్వే శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో మెగా ఫైట్ ఎగ్జామినేషన్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ ప్రాజెక్టును రూ.1000 కోట్లతో ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. తెలంగాణలో రైల్వే వ్యవస్థను మరింత బలోపేతం చేసే ప్రయత్నంలో భాగంగా వరంగల్ జిల్లాలో గూడ్స్ రైలు వ్యాగన్ల రిపేర్ కోసం ఒక మెగా ఫ్రైట్ ఓవర్ హాలింగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇది తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిది కావడం విశేషం. సాధారణంగా గూడ్స్ రైళ్లకు మైనర్ రిపేర్లు వస్తే.. కాజీపేట లేదా రామగుండం స్టేషన్లకు తరలించి నిర్వహిస్తారు. కానీ ఇప్పుడు ఏర్పాటు చేయనున్న ఈ మెగా ఫ్రైట్ ఓవర్ హాలింగ్‌లో.. రైలు వ్యాగన్‌ను పూర్తిగా వేరు చేసి.. ఏ భాగంలో అయితే సమస్య ఉందో దాన్ని గుర్తించి.. సరి చేసి తిరిగి బిగిస్తారు. ఈ సెంటర్‌లో గూడ్స్ వ్యాగన్లు, వాటి నిర్వహణ, ఓవర్ హీలింగ్ వంటి వాటిని చేపడతారు. ప్రస్తుతం రామగుండం, బెల్లంపల్లి, కాజీపేటలో ఇలాంటి సౌకర్యాలు ఉన్నాయి. అవి కూడా సాధారణ మెయింటెనెన్స్ మాత్రమే నిర్వహిస్తున్నాయి. ఈ ప్రక్రియ వల్ల సరుకు రవాణా చేసే రైళ్లు మరింత వేగంగా, సురక్షితంగా ప్రయాణించగలవు. ప్రస్తుతం తెలంగాణలోని వ్యాగన్లను రిపేర్ చేయడం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని రాయనపాడుకు తరలిస్తున్నారు. ఈ కొత్త సెంటర్ నిర్మించి అందుబాటులోకి తీసుకువస్తే ఆ ఇబ్బందులు తప్పి, ఖర్చులు కూడా కలిసి వస్తాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఈ మెగా ఫ్రైట్ ఎగ్జామినేషన్ ప్రాజెక్ట్ కోసం సుమారు రూ.1,000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇంకా కాజీపేట-మహబూబాబాద్ మధ్య దాదాపు 200 ఎకరాల నుంచి 300 ఎకరాల స్థలం కోసం రైల్వే శాఖ అధికారులు గాలింపు చేపడుతున్నారు. ఈ మెగా ఫ్రైట్ ఎగ్జామినేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తే వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని రైల్వే శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే వరంగల్‌లో రైల్వే తయారీ యూనిట్ ఉంది. ఇప్పుడు ఈ మెగా ఫ్రైట్ ఎగ్జామినేషన్ సెంటర్ కూడా వస్తే.. ఒక కీలక రైల్వే హబ్‌గా వరంగల్ మారుతుందని రైల్వే వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణ నుంచి సిమెంట్, బొగ్గు, ఉక్కు రవాణా ఎకువగా ఉంటుంది కాబటి.. ఈ సెంటర్ చాలా అవసరమని సంబంధిత వరాలు పేరొంటునాయి. ఈ సెంటర్‌ను ఎకడ ఏరాటు చేయాలి అనేదానిపై సలాని గురించిన తరాత డీపీఆర్‌ను రెడీ చేయనునారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com